RNI: TELTEL12349

# మన సాక్షి
గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 25 మంగళవారం23 జులై2024 పేజీలు : 6

Digital Edition

## పద్మశ్రీ గ్రహీతలకు పింఛన్..
## ఉత్తర్వులు జారీ



మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్:

తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారు! పద్మశ్రీ అవార్డులు ప్రకటంచగానే శిల్పరామం లో ఘనంగా సత్కరించిన విషయం విదితమే! ఇటీవలే పద్మశ్రీ గ్రహీతలకు ఒక్కొక్కరికి 25 లక్షలు నజరానా అందించగా, ప్రతి నెలా 25 వేల రూపాయలు పింఛనుకు సంబంధించి ఇవాళ జీవో విడుదల చేశారు. ఇక నుంచి ప్రతి నెల 25 వేల రూపాయల గౌరవ పెన్షన్ అందుతుందని సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. కనుమరుగవుతున్న కళలను గుర్తించి, వాటిని భవిష్యత్తు తరాలకు అందించే కళాకారులను ప్రోత్సహించేందుకు సీయం రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. అందులో భాగంగా ఇటీవలే పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్న గడ్డం సమ్మయ్య, దాసరి కొండప్ప తదితరులకు ప్రతీ నెల25 వేల రూపాయల ప్రత్యేక పింఛన్ మంజూరు చేస్తూ జీవో జారీ చేసినట్లు వివరించారు. ఇక నుంచి సాంస్కృతిక శాఖ ద్వారా పింఛన్ డబ్బులు నేరుగా వారి ఖాతాల్లో జమ అవుతాయి.

## సీఎం అనే భ్రమలో ఉన్న జగన్
## డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్



మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్:

మాజీ ముఖ్యమంత్రి జగన్ కు ఇంకా తత్వం బోధపడలేదని అన్నారు జనసేన అధినేత, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్. కొత్త ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు కూడా గడవక ముందే విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. అమరావతిలో జరిగిన కూటమి ఎమ్మెల్యేల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వినుకొండలో చోటుచేసుకున్న గ్రూపు తగాదాకు రాజకీయ రంగు పులిమారని విమర్శించారు. అవాస్తవాలను చెపుతూ కుట్రలకు తెర లేపుతున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికీ తానే సీఎం అని జగన్ అనుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఎల్లకాలం సీఎంగానే ఉంటాననే భ్రమల్లోంచి జగన్ ను ప్రజలు బయటపడేశారని చెప్పారు. చంద్రబాబుకు తాను, తమ పార్టీ సంపూర్ణంగా సహకరిస్తుందని తెలిపారు. రాష్ట్ర పురోగతికి చంద్రబాబు ఎలాంటి నిర్ణయం తీసుకున్నా పూర్తిగా మద్దతిస్తామని చెప్పారు.

## ఆర్ఆర్ఆర్ రోడ్డు నిర్మాణ పనులను
## వేగవంతం చెయ్యాలి



మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్:

జాతీయ రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల (మోర్త్) శాఖ కార్యదర్శి శ్రీ అనురాగ్ జైన్ తో సమావేశమైన రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిఆర్ఆర్ఆర్ రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అనురాగ్ జైన్ కు మంత్రి వినతి అందజేశారు. నల్గొండ బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని త్వరగా చేపట్టేందుకు ఎస్ఆఫ్ సీ (స్టాండింగ్ ఫైనాన్స్ కమిటీ) మీటింగ్ ఏర్పాటు చేసి త్వరగా టెండర్లు పిలవాలని కోరిన మంత్రిరాష్ట్రంలో 16 రాష్ట్ర రహదారులను.. జాతీయ రహదారులుగా మార్చే ప్రతిపాదనలపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని మంత్రి అభ్యర్ధన. మంత్రితో పాటు సమావేశంలో పాల్గొన్న ఆర్ ,బీ స్పెషల్ సెక్రెటరీ శ్రీమతి దాసరి హరిచందన, ఇతర అధికారులుసుదీర్ఘంగా సాగిన సమావేశం.. రహదారుల నిర్మాణాలపై సెక్రెటరీతో కులంకుషంగా చర్చించిన మంత్రి.నల్గొండ బైపాస్ నిర్మాణంపై వారంలో ఎస్ఎఫ్ సీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన అనురాగ్ జైన్.

## పార్లమెంట్‌లో 'నీట్'పై రగడ

మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్:

నీట్ పేపర్ లీక్ అంశాన్ని సీరియస్ గా తీసుకోవాలని కాంగ్రెస్ డిమాండ్ పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో తొలిరోజే నీట్ కేంద్రంగా అధికార, విపక్ష సభ్యుల మధ్య మాటల తూటాలు పేలాయి. సభ ప్రారంభం కాగానే నీట్ పేపర్ లీక్ అంశంపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం ప్రారంభ మైంది. విపక్షం తరుపున కేసీ వేణుగోపాల్, అఖిలేశ్ యాదవ్, రాహుల్ గాంధీలు ప్రశ్నలు సంధించగా..విపక్ష సభ్యుల ప్రశ్నలకు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సమాధానం ఇచ్చారు. నీట్ పేపర్ లీక్ చాలా పెద్ద సమస్య అని రాహుల్ గాంధీ అన్నారు. ఈ సమస్యను మూలాల నుంచి పెకిలించాల్సి ఉందని తెలిపారు. ధర్మేంద్ర ప్రధాన్ తనను తప్ప అందరినీ తప్పుపడుతున్నారని... డబ్బునోళ్లు పేపర్లు కొని వ్యవస్థను అపహాస్యం పాలు చేస్తున్నారని రాహుల్ విమర్శలు గుప్పించారు. డబ్బు ఉన్న వాళ్లు విద్యా వ్యవస్థనే కొనేస్తున్నారని ఆరోపించారు. పేపర్ లీక్ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలని విపక్షనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు.



## బెయిల్ పిటిషన్ విచారణ వాయిదా

మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్:

బి ఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బెయిల్ పిటిషన్పై విచారణ వాయిదా పడింది. రౌస్ అవెన్యూ కోర్టు ఈ పిటిషన్పై విచారణను ఆగస్ట్ 5వ తేదీకి వాయిదా వేసింది. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్టైన కవిత తీహార్ జైల్లో ఉన్నారు. సీబీఐ కేసులో ఆమె డిఫాల్ట్ బెయిల్ ఇవ్వాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్పై విచారణ కొనసాగుతోంది. మద్యం పాలసీ కేసులో కవిత జ్యుడీషియల్ కస్టడీ నేటితో ముగిసింది. కవితపై సీబీఐ దాఖలు చేసిన ఛార్జిషీట్పై రౌస్ అవెన్యూ కోర్టు విచారణ చేపట్టనుంది. అనారోగ్య కారణాలతో ఉన్న కవితకు ఎయిమ్స్ వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. అనంతరం మెడికల్ రిపోర్టులను జైలు అధికారులు కోర్టుకు సమర్పించనున్నారు.



## జగన్ కు రఘురామకృష్ణరాజు
## పలకరింపు...



మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్:

ఏపీ అసెంబ్లీలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. వైసీసీ అధినేత జగన్ దగ్గరకు వెళ్లి పలకరించారు టీడీపీ ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు. ఇద్దరి మధ్య కొన్ని నిమిషాలపాటు మాటామంతీ జరిగింది. ఇరువురి భేటీ.. ఆసక్తికర చర్చకు దారితీసింది. గత ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం జగన్ ప్రమేయంతోనే తనపై హత్యాయత్నానికి కుట్ర జరిగిందని ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఈ అంశంపై ఆయన న్యాయ పోరాటం కూడా చేస్తున్నారు. తన కేసులో ఎవరెవరికి ఫోన్లు వెళ్లాయో గూగుల్ టేక్అవుట్ వివరాలు సేకరించాలని పోలీసు శాఖను ఆయన కోరుతున్నారు. గతంలో వైసీపీ రెబల్ ఎంపీగా ఉండి.. జగన్పై తీవ్ర విమర్శలు చేసిన రఘురామ.. ఇటీవల జరిగిన ఎన్నికల్లో టీడీపీ ఉండి అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన విషయం తెలిసిందే. నిన్నమొన్నటివరకు కూడా జగన్పై ఆయన విమర్శలు చేస్తూనే ఉన్నారు. కానీ ఇవాళ స్వయంగా జగన్ వద్దకే వెళ్లి మాట్లాడటం చర్చనీయాంశమైంది

## సొంత బాబాయ్ హత్యకు గురైతే ధర్నా చేయలేదేం?:
## జగన్ పై మండిపడ్డ షర్మిల



మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్:

ఆంధ్రప్రదేశ్ లో హత్యా రాజకీయాలపై దేశ రాజధానిలో వైసీపీ ధర్నా చేస్తుందంటూ మాజీ సీఎం జగన్ చేసిన ప్రకటనపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్రంగా మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశాలు ఎగ్గొట్టేందుకే జగన్ ఢిల్లీకి వెళుతున్నారని విమర్శించారు. ఐదేళ్ల పాలనలో ఏపీకి ప్రత్యేక హోదా కోసం ఎన్నిసార్లు ఢిల్లీలో ధర్నా చేశారని నిలదీశారు. ఏపీకి ప్రత్యేక హోదా అంశాన్ని బీజేపీకి తాకట్టు పెట్టారని ఆరోపించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడలేకపోయారని మండిపడ్డారు. ఈమేరకు సోమవారం విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో షర్మిల మీడియాతో మాట్లాడారు. 'వైఎస్ జగన్మోహన్ రెడ్డి సొంత బాబాయ్ హత్యకు గురైతే ధర్నా చేయలేదేం? హంతకులతో ఇప్పటికీ భుజాలు రాసుకుంటూ తిరుగుతూ సొంత చెల్లెళ్లకే వెన్నుపోటు పొడిచారు. ఐదేళ్ల పాలనలో ఏపీకి ప్రత్యేక హోదా కోసం ఏనాడైనా ధర్నా చేశారా? మరి ఇప్పుడు ఎందుకు ధర్నాలు? అధికారంలో ఉన్నన్ని రోజులు ప్రత్యేక హోదా ఊసే లేకుండా చేశారు. పోలవరం ప్రాజెక్టును, కడప, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీలను పట్టించుకోలేదు, మూడు రాజధానుల పేరుతో ప్రజలను గందరగోళానికి గురిచేశారు. వీటన్నిటిపై ఏనాడూ ధర్నా చేయలేదు కానీ మీ పార్టీ కార్యకర్త చనిపోతే ఢిల్లీకి వెళ్లి ధర్నా చేస్తారా? అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకుండా తప్పించుకునేందుకే ఈ ఎత్తు వేశారు. మీ పార్టీ ఎమ్మెల్యేలు ఉన్నదే 11 మంది, ఉన్న ఆ కొద్దిమందైనా అసెంబ్లీలో చర్చలో పాల్గొనరా? ప్రజావ్యతిరేక బిల్లులపై పాలకపక్షంతో కొట్లాడే అవసరం మీకు లేదనుకుంటున్నారా' అంటూ జగన్ ను షర్మిల నిలదీశారు.

వినుకొండలో జరిగిన హత్యకు కారణం వ్యక్తిగత కక్షలేనని పోలీసులు కూడా తేల్చేశారని షర్మిల గుర్తుచేశారు. హతుడు, హంతకుడు ఇద్దరూ నిన్నమొన్నటి వరకు వైసీపీతోనే ఉన్నారని గుర్తుచేస్తూ.. ఇది రాజకీయ హత్య ఎలా అవుతుందని నిలదీశారు. ఓవైపు రాష్ట్రంలో భారీ వర్షాలకు చాలా మంది జనం వరదల్లో చిక్కుకున్నారని, ఇల్లూ వాకిలీ నీట మునగడంతో దిక్కుతోచక రోదిస్తున్నారని షర్మిల చెప్పారు. వారిని పరామర్శించి ధైర్యం చెప్పాలని అనిపించడం లేదా? అంటూ జగన్ ను ప్రశ్నించారు. 'కేవలం మీ పార్టీ వాళ్లు ఓటు వేస్తేనే మీరు గెలిచారా? ఐదేళ్లు ప్రజల కోసం పనిచేయలేదు కానీ ఇప్పుడు ఢిల్లీకి వెళ్లి ధర్నా చేస్తారంట.. సిగ్గుండాలి కదా' అంటూ జగన్ పై షర్మిల తీవ్ర విమర్శలు చేశారు.

# అంగరంగ వైభవంగా ఆల్ఫోర్స్ లో బోనాల సంబరాలు

మన సాక్షి గొంతుక న్యూస్/సుల్తానాబాద్



సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమైన తెలంగాణ రాష్ట్రంలో బోనాల పండుగకు అత్యంత ప్రాధాన్యతనిస్తారని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో బోనాల వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆధినేత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బోనాల పండుగ అతి చారిత్రకమైనదని బోనాల పండుగ సాంప్రదాయం తెలంగాణ రాష్ట్రంలో తరతరాలు నుండి వస్తున్నదని ఈ సాంప్రదాయాన్ని ఎటువంటి ఆటంకాలు లేకుండా కొనసాగించడం జరుగుతుందని తెలిపారు మహిళలకు అత్యంత ప్రీతికరమైన పండుగ బోనాల పండుగ అని చెప్పారు బోనం ఎత్తుకోవడం ద్వారా వారి ఇళ్లల్లో సుఖసంతోషాల తో పాటు అష్టైశ్వర్యాలు కలుగుతాయని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం బోనాల పండుగకు అధిక ప్రాధాన్యతని ఇస్తుందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యాసంస్థల్లో ప్రతి పండుగ యొక్క విశిష్టతను తెలుపుతూ సంబరాలు చేసుకోవడం జరుగుతుందన్నారు దీంతో విద్యార్థుల్లో ఆధ్యాత్మిక శోభ సంతరిస్తుందన్నారు. నెల రోజులపాటు రాష్ట్రంలో అన్ని ప్రాంతంలో బోనాల పండుగను పెద్ద ఎత్తున నిర్వహిస్తారని, డప్పు చప్పుళ్ల మధ్య మహిళలు నెత్తిన బోనం ఎత్తుకొని ఊరేగింపుగా వెళ్లి తమ ఇష్ట దైవమైన ఆలయంలో బోనాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారని తెలిపారు. అనంతరం అత్యంత కీలక ఘట్టమైన భవిష్యవాణి కార్యక్రమాన్ని ప్రజలందరూ అత్యంత ఆసక్తితో ఉత్కంఠతో ఎదురు చూస్తారని తెలిపారు ఆషాడమాసంలో వివిధ గ్రామాల్లో దేవతలకు బోనాల సమర్పించి శాంతింప చేసి ఆశీర్వాదం పొందుతారని చెప్పారు అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పోతురాజుల విన్యాసాలు , నృత్యాలు, అత్యంత కీలక ఘట్టమైన భవిష్యవాణి చెప్పే విధానం అందర్నీ ఆకర్షించింది ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహం చౌరస్తా మధ్యలోనే ఉండాలి



**విగ్రహం చుట్టూ వలయం ఏర్పాటు చేయాలి**

**రోడ్లు విస్తరిస్తేనే అభివృద్ధి**

**ప్రజల అభివృద్ధికి బిఎస్పి పార్టీ మద్దతు ఎప్పుడు ఉంటుంది**

**రాజ్యాంగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తే ప్రభుత్వాన్ని ఖచ్చితంగా ప్రశ్నిస్తాం**

**అఖిలపక్షంలో బిఎస్పి షాద్ నగర్ నేత దొడ్డి శ్రీనివాస్**

**మన సాక్షి గొంతుక /జులై 22/రంగా రెడ్డి జిల్లా బ్యూరో**

షాద్ నగర్ చౌరస్తా వలయ నిర్మాణం మరియు రోడ్ల విస్తీర్ణ పనుల కోసం షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో బహుజన్ సమాజ్ పార్టీ షాద్ నగర్ నేత దొడ్డి శ్రీనివాస్ హాజరై మాట్లాడారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహం చౌరస్తా మధ్యలో ఉండాలని విగ్రహం చుట్టూ వలయం ఏర్పాటు చేయాలన్నారు, గత సంవత్సరం జరిగిన అఖిలపక్ష సమావేశంలో నాడు ప్రతిపక్ష నాయకునిగా ఉన్న నేటి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు అంబేద్కర్ విగ్రహాన్ని చౌరస్తాలోనే ఉండాలని పట్టు పట్టిన విషయాన్ని గుర్తు చేశారు, దేహాభివృద్ధికి రక్తప్రసరణ ఎంత ముఖ్యమో దేశ అభివృద్ధికి రోడ్ల విస్తరణ అంతే ముఖ్యమని అందుకోసం షాద్నగర్ లో రోడ్ల విస్తరణ జరగాలన్నారు, ప్రజల అభివృద్ధికి బీఎస్పీ పార్టీ మద్దతు ఎప్పుడు ఉంటుందని రాజ్యాంగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తే ప్రభుత్వాన్ని సైతం ప్రశ్నిస్తామని అఖిలపక్షంలో తన గొంతును విడిపించారు, ఈ కార్యక్రమంలో షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో పాటు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు స్థానిక మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు, కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యేలు చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, భీష్మ కిష్టయ్య, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు స్థానిక నేత నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, బిఆర్ఎస్ మున్సిపల్ చైర్మన్ నరేందర్, బీఎస్పీ షాద్నగర్ నేత దొడ్డి శ్రీనివాస్, పట్టణ సీఐ విజయ్ కుమార్, ట్రాఫిక్ సిఐ చంద్రశేఖర్, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, ఆర్ అండ్ బి డిఈ రవీందర్, సిపిఎం సీనియర్ నాయకులు ఎన్ రాజు, కౌన్సిలర్లు కానుగు అనంతయ్య, సర్వర్ పాషా, నందీశ్వర్, రాయికల్ శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, రఘు, చెంది తిరుపతిరెడ్డి, బాలరాజ్ గౌడ్, తోకల దామోదర్ రెడ్డి, బిజెపి నేతలు మల్చాల మురళి, వంశీ, టిఆర్ఎస్ నాయకులు యుగంధర్, మీడియా ప్రతినిధులు శరత్, మిద్దెల సత్యనారాయణ, రాజేష్, సరపు రమేష్, భాస్కర్, ధన్నారం రమేష్, శివ, రాజశేఖర్ గౌడ్, ఉర్దూ పాత్రికేయులు అర్షద్ తదితరులు హాజరయ్యారు





# చేర్యాల మార్కెట్ చైర్మన్ కు సన్మానం

మనసాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కట్కూరు గ్రామానికి చెందిన చేర్యాల నూతన మార్కెట్ చైర్మన్ గా ఎన్నికైన నల్ల నాగుల శ్వేత వెంకటాచారి, నీ కట్కూరు కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీధర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు, అనంతరం కాంగ్రెస్ నాయకులు ఏనుగుల శ్రీధర్ మాట్లాడుతూ మాట్లాడుతూ, యువతకు కాంగ్రెస్ పార్టీలో ప్రాధాన్యత ఇచ్చి మార్కెట్ చైర్మన్ ఎంపిక కావడం చాలా సంతోషకరమని, అన్నారు, అనంతరం నల్ల నాగుల శ్వేత వెంకటాచారి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రైతుల పక్షాన నిరంతరం కృషి చేస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయ పాత్రకు కిచ్చే ప్రభుత్వం నిర్ణయాన్ని అసెంబ్లీలో మాట్లాడాలి.

**సిపిఐ పార్టీ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు వినతి పత్రం అందజేసిన**

**రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి**



మన సాక్షి గొంతుక /జులై 22/రంగా రెడ్డి జిల్లా బ్యూరో

తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) బాధ్యులు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు పి ప్రేమ్ పావని గారితో కలిసి సోమవారం ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో సిపిఐ పార్టీ కొత్తగూడెం శాసనసభ్యులు కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు గారికి ఈనెల 23 నుండి అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. ఈయొక్క అసెంబ్లీ సమావేశాలలో మాట్లాడాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. రంగారెడ్డి జిల్లాలో మధ్యాహ్న భోజన పథకాన్ని 7 మండలాలను మహేశ్వరం, బాలాపూర్, అబ్దుల్లాపూర్ మెట్టు, హయత్ నగర్, కొత్తూరు, నందిగామ, శంషాబాద్, మండలాలను స్వచ్ఛంద సంస్థ అక్షయపాత్రకు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం మరియు అధికారులు నిర్ణయించారు. ఈ యొక్క నిర్ణయం అమలు జరిగితే గత సుమారు 23 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజనం వంటలు చేస్తున్న కార్మికుల కుటుంబాలు రోడ్డున పడతారు అనేక నష్ట కష్టాలు భరించి మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహించారు. మధ్యాహ్న భోజన కార్మికులుగా పనిచేసే వారంతా బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పొట్టకొట్టే నిర్ణయాన్ని మీ ద్వారా ప్రభుత్వం ఉపసమరించుకునే విధంగా తమరు కృషి చేయాలని అసెంబ్లీలో మాట్లాడి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి కార్మికులకు మీ ద్వారా తగిన న్యాయం చేయాలని కోరడం జరిగింది.

# ముదిరాజులను బిసి డి నుండి బీసీఏలో చేర్చాలి

**- తహశీల్దారు కు వినతి పత్రం**

**- ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు ముశెట్టి కిష్టయ్య ముదిరాజ్**



మన సాక్షి గొంతుక న్యూస్ పాపన్నపేట

తెలంగాణలో ఉన్న ముదిరాజులను బిసి డి నుంచి బీసీ ఏ లోకి మార్చాలని కోరుతూ సోమవారం నాడు పాపన్నపేట ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు ముశెట్టి కిష్టయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో పాపన్నపేట తహసీల్దార్ లక్ష్మణ్ బాబు గారికి వినతి పత్రం ఇచ్చారు. అనంతరం ముశెట్టి కిష్టయ్య ముదిరాజ్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజులను బీసీ డి నుండి బీసీ ఏ లోకి మార్చాలని, ముదిరాజ్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ కివెయ్యి కోట్ల నిధులు మంజూరు చేయాలని, తెలంగాణ మత్స్య సహకార సంఘాలకు వెంటనే ఎన్నికలు జరిపి చైర్మన్ మరియు పాలకమండలి ని నియమించాలని , చేపపిల్లల కోసం నిధులు నేరుగా సొసైటీ ఖాతాల్లో జమచేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం మండల అధ్యక్షుడు కిరణ్, ముదిరాజ్ సంఘం మండల నాయకులు చంద్రయ్య నాని చామంతుల కిరణ్ భూమేష్ గోపాల్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ

ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేత



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ రూరల్/లింఘాల ఘనపురం:



భారతీయ జనతా ఓబీసీ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఓబీసీ మోర్చా జనగామ మండల అధ్యక్షులు బిజ్జ రమేష్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా బిజెపి జనగామ మండల అధ్యక్షులు లద్దునూరి మహేష్ యాదవ్,విశిష్ట అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరు తో బీసీ కులగనన చేసి 22 శాతం రిజర్వేషన్ ను 42 శాతానికి పెంచుతామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన అనేక హామీలలో ఏ ఒక్కటి కూడా నేరవేర్చక పోవడంతో పాటు కులగణన చేయకుండానే స్థానిక ఎన్నికలకు వెళుతున్న సందర్భంగా పూర్తిగా ఇచ్చిన హామీలు నెరవేర్చిన తరువాతనే స్థానిక ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ పవన్ శర్మ,మండల ఉపాధ్యక్షులు నిమ్మల మధు,మండల ప్రధాన కార్యదర్శి బండ శ్రీనివాస్,యువమోర్చ మండల అధ్యక్షులు కీర్తి వెంకటేష్,బొల్ల సిద్దులు,మామిడాల మధు,బండ మల్లేష్,గడ్డం శ్రీనివాస్,చింతపండు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

లింఘాల ఘనపురం మండల కేంద్రంలో........

ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు ఆనంద్ ఆధ్వర్యంలో బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మండల ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చౌదరిపల్లి సతీష్ మాట్లాడుతూ బీసీలకు రిజర్వేషన్లు,గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ,బీసీ సబ్ ప్లాన్,ఎంబీసీ కులాలకు ప్రత్యేక సంక్షేమ మంత్రిత్వ శాఖ ఏర్పాటు,అన్ని బీసీ కులాల సమగ్ర అభివృద్ధికి కార్పొరేషన్లు ఏర్పాటు,బీసీ కుటుంబాలకు ర్యాంకుతో సంబంధం లేకుండా ఫీజు రియంబర్స్మెంట్,బీసీ అన్ని సామాజిక వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ కూడా నెరవేర్చేందుకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. కావున కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ప్రజ్ఞాపురం ఆంజనేయులు,బీజేవైఎం అధ్యక్షులు సందీప్,మండల ఉపాధ్యక్షులు కేమిడి నాగరాజు,మండల ఉపాధ్యక్షులు తాటిపాముల మల్లేష్ గౌడ్,ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు శ్రీనివాస్,బిజెపి సీనియర్ నాయకులు నర్సింగ ఉపేందర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:

మండలంలోని చౌడారం గ్రామంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలోని బాలికలకు మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ మిషన్ కో - ఆర్డినేటర్ శారదా మరియు జెండర్ స్పెషలిస్ట్ పవిత్ర మాట్లాడుతూ నేటి సమాజం లో ఆడపిల్లకు రక్షణ ఆడపిల్లలను రక్షించే బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని,ఆడపిల్లల పట్ల వివక్షత చూపరాదన్నారు. విద్యార్థులకు పోక్సో మరియు నూతన చట్టలపై అవగాహనా కల్పించారు. మహిళా సాధికారత కోసం హబ్ ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని,బాలికల మరియు మహిళా భద్రత చర్యలతో పాటు,బేటీ బచావో,బేటీ పడావో,బాలికలకు విద్య యొక్క ప్రాముఖ్యత గురించి వివరిస్తూ,మహిళా అంటే వ్యక్తి కాదు శక్తి అని,సఖి సేవల గురించి వివరించారు. విమెన్ హెల్ప్ లైన్ 181,చైల్డ్ కేర్ హెల్ప్ లైన్ 1098 ల గురించి విద్యార్థినిలకు అవగాహన కల్పించారు.



**జిల్లాలోని పంచాయతీరాజ్ శాఖకు చెందిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్.శ్రీనివాస రావు కరీంనగర్ జిల్లా నుంచి జనగామ జిల్లాకు బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా ఆయన సోమవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.**

**మనసాక్షిగొంతుకప్రతినిధి/జనగామ:**



# ఆర్యవైశ్యులం ఐక్యమత్యం చాటుదాం

**వనభోజనాల కార్యక్రమంలో పాల్గొన్న ఆర్య వైశ్యులు.**



**మన సాక్షి గొంతుకప్రతినిధి/బచ్చన్నపేట మండలం.**

జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండల కేంద్రంలో ఆర్యవైశ్యులు వనభోజనాల కార్యక్రమం శ్రీనిధి ఫంక్షన్లో ఘనంగా జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు,



కార్యదర్శులు, జిల్లా యూత్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బచ్చన్నపేట మండలంలో ఆర్యవైశ్యులు అందరూ ఐక్యమత్యంతో ఉండి ప్రజాసేవ చేయడానికి ముందుండాలని, గతంలో వినాయకుల పంపిణీ ,పేద కుటుంబాలకు సహాయం, పెళ్లిలకు పుస్తెమెట్టలు, ఆర్థిక సహాయం అందించడం, జరిగింది అన్నారు. రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరం ఐక్యమత్యంతో ఉండి ప్రజాసేవలో ఉండాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా రాజేశ్వర్, పిన్న ఉపేందర్, కొత్తపల్లి రాజయ్య ,కొత్తపల్లి కాశీపతి, జిల్లా వెంకటేశం ,దొంతుల చంద్రమౌళి ,సిరిపురం రాజేశం ,జిల్లా నర్సింగరావు , కొత్తపల్లి కిరణ్ ,జనగామ జిల్లా అధ్యక్షులు , బిజ్జాల నవీన్, సెక్రెటరీ ఉపేందర్, విజయ్ ,ఐవిఎఫ్ జిల్లా యూత్ అధ్యక్షులు జిల్లా సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**మన సాక్షి గొంతుకప్రతినిధి/బచ్చన్నపేట మండలం.**



బచ్చన్నపేట మండల కేంద్రంలో మృతి చెందిన టేకుపల్లి యాదమ్మ కుటుంబాన్ని మాజీ ఎంపిటిసి బొమ్మెన అరుణ ఆంజనేయులు పరామర్శించి, నేనున్నాను ధైర్యం చెప్పి వారికి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా అడగకుండానే ఇంటికి వచ్చి ఆర్థిక సహాయం అందించిన మాజీ ఎంపిటిసి బొమ్మెన అరుణ ఆంజనేయులు సభ్యులకు ఎప్పటికీ రుణపడి ఉంటానని తెలియజేశారు. ఈ సందర్భంగా అల్వాల నరసింహారావు, కర్రే భాస్కర్, యాదగిరి, బి యాదగిరి, జంపయ్య, ఉపేందర్ ,పోచయ్య పాల్గొన్నారు.

# దివ్యంగుల శక్తి సామర్థ్యలను కించపరుస్తారా.?



స్మిత సభర్వాల్ వెంటనే బహిరంగంగా క్షమాపణ చెప్పాలి

ఎన్పీఆర్డి జిల్లా అధ్యక్షులుఆశన్న గారి భుజంగారెడ్డి డిమాండ్

మన సాక్షి గొంతుక/షాద్ నగర్ ప్రతినిధి:-

అలిండియా సర్వీసుల్లో దివ్యంగుల కోటపై ఐఏఎస్ అధికారి స్మిత సభర్వాల్ చేసిన వ్యాఖ్యలను ఎన్పీఆర్డి తీవ్రంగా ఖండించింది.దివ్యంగులను అవమానించేలా వారి శక్తి సామర్థ్యలను కించపరిచేలా వ్యాఖ్యలు చేశారంటు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ముఖ్య కూడలి (చౌరస్తా ) లో ఎన్ పి ఆర్ డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆశన్న గారి భుజంగారెడ్డి మరియు దివ్యంగుల సంఘాల నాయకులు మండి పడ్డారు.వెంటనే ఆమె క్షమాపణ చెప్పాలని ఆమె చేసిన అభ్యంతకర వ్యాఖ్యలు వెంటనే తీసివేయాలని కోరారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు

ఈ కార్యక్రమం లో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు చేగురి శేఖర్ గౌడ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి అభ్య సంతోష, విజయభారతి, మనిలా, సువర్ణ, అంజయ్య, అనసూయ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# వర్ష బీభత్సానికి నీళ్ల మధ్యన జీవిస్తున్న బుడగ జంగాల కాలనీ

ఆకస్మికంగా పర్యటించి బాధితులను ఓదార్చిన వొడితల ప్రణవ్

మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో అన్ని సదుపాయాలు కల్పిస్తా



మన సాక్షి గొంతుక / హుజురాబాద్

హుజురాబాద్ పట్టణంలో గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు పట్టణంలోని 23వ వార్డు పూర్తిగా వర్షపు నీటితో నిండిపోయింది. ఈ



కాలనీలో దాదాపు 300 మంది బుడగ జంగాల ప్రజలు... పిల్లాపాపలతో గుడిసెలు వేసుకుని అనేక సంవత్సరాల నుండి నిరుపేద జీవితాలను గడుపుతున్నారు. నిన్న మొన్నటి భారీ వర్షాల వల్ల అనేక గుడిసెలపై గల తాత్కాలిక పైకప్పులు కొట్టుకుపోగా... దాదాపు మొత్తం గుడిసెలు సగం నీటిలో కూరుకుపోవడంతో వస్తువులు... దుస్తులు... పక్క బట్టలు.. రేషన్ బియ్యం... ఇతర సరుకులు నీట మునిగిపోవడంతో వారు వీధుల పాలయ్యారు. ఏ ఒక్కరూ స్పందించకపోవడంతో వారి పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. ఒక విధంగా చెప్పాలంటే ఈ బుడగ జంగాల కాలనీ మొత్తం ఒక చిన్న పాటి చెరువులా తయారైంది. సోమవారం రోజున కాంగ్రెస్ నేత ప్రణవ్ ప్రత్యేకంగా బుడగ జంగాల కాలనీలో పర్యటించగా ఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సిరిపాటి వేణు అక్కడి పరిస్థితిని వారికి వివరించి ,ప్రతి ఇంటిని పరిశీలించారు.. అలాగే ప్రతి కుటుంబాన్ని పలకరించి జరిగిన నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా 23వ వార్డు బుడగజంగాలు వొడితల ప్రణవ్ మాట్లాడుతూ తాము వర్షాలు వచ్చినప్పుడల్లా ఇలాంటి ఇబ్బందులే ఎదుర్కొంటున్నామని... తమకు స్వంత గృహాలు లేవని... రోడ్లు డ్రైనేజీలు కూడా లేవని... కూలి నాలి చేసుకుంటూ పిల్లాపాపలతో నిరుపేద జీవితాలను గడుపుతున్నట్లు తమ గోడును వెళ్ళబోసుకున్నారు. ఇదంతా విని చెలించిపోయిన ప్రణవ్ బాబు తాను తప్పకుండా మీ వార్డు సమస్యలను తక్షణమే జిల్లా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ దృష్టికి తీసుకువెళ్తానని... వారి ద్వారా ప్రభుత్వం దృష్టి కూడా మీ సమస్యలను తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం శాయా శక్తుల కృషి చేస్తానని బుడిగ జంగాలకు ఈ సందర్భంగా ప్రణవ్ హామీ ఇచ్చారు. కాగా బుడగ జంగాల కాలనీలో అక్కడి బాధితుల సమక్షంలోనే హుజురాబాద్ మునిసిపల్ కమిషనర్ కు ప్రణవ్ ఫోన్ చేసి తక్షణమే 23వ వార్డులో పర్యటించి ఇప్పటికిప్పుడు తీసుకోవలసిన చర్యలను తీసుకోవాలని... అలాగే వారికి సంబంధించిన సమస్యలను పూర్తిగా తెలుసుకొని ఒక నివేదికను తయారు చేయాలని కోరారు. రోడ్లు డ్రైనేజీ విషయంలో ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఉందని ప్రణవ్ మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ పర్యటనలో ప్రణవ్ వెంట కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కల్తీ పేరుతో కల్లు మండువలను మూసేస్తే సహించం: మధుయష్కీ గౌడ్

**నాగర్ కర్నూల్ లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ**

**హాజరైన మంత్రి జూపల్లి, మధుయాష్కి గౌడ్, స్వామి గౌడ్ , శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యేలు రాజేష్ రెడ్డి, వంశీకృష్ణ**



మన సాక్షి గొంతుక /జులై 22/రంగా రెడ్డి జిల్లా బ్యూరో



కల్తీ పేరుతో కల్లు మండువ లపై దాడులు చేసి, అక్రమ కేసులు బనాయిస్తే సహించేది లేదని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధు యాష్కిగౌడ్ పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ లో ఏర్పాటుచేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం సోమవారం జరిగింది. మంత్రి జూపల్లి కృష్ణారావు, శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్, మాజీమంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ , ఎమ్మెల్యే లు కుచుకుల్ల రాజేష్ రెడ్డి, డాక్టర్ వంశీకృష్ణ, తదితరులతో కలిసి మధుయాష్కి గౌడ్ గారు విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మధుయాష్కీ గౌడ్, మాట్లాడుతూ... గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో కల్లు మండువాలు మూసేస్తే.. అధికార పార్టీలో ఎంపీగా ఉండి కూడా ఎదిరించి పోరాడని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా కల్తీ పేరుతో దాడులు చేసి గౌడ కులస్తులను ఇబ్బంది పెడితే అండగా నిలబడి పోరాడుతానని పేర్కొన్నారు. తాటి చెట్టు నుంచి కిందపడి ఎంతోమంది మరణించడం అంగవైకల్యానికి గురి కావడం బాధిస్తుందన్నారు. గీత కార్మికుల రక్షణ కోసం ఇటీవల తమ రేవంత్ రెడ్డి ప్రభుత్వం 'కాటమయ్య రక్షణ కవచం' పేరుతో సేఫ్టీ కిట్స్ ను అందజేసిందన్నారు. గీత కార్మికులు తమ పిల్లలను బాగా చదివించాలని సూచించారు. 350 ఏళ్ల కిందటనే సమాజంలో జరుగుతున్న అన్యాయాలు , దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడి రాజ్యాధికారాన్ని సాధించిన గొప్ప వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు. చాకలి, మంగలి, కుమ్మరి, వడ్రంగి, మైనారిటీ సోదరులతో జట్టు కట్టి.. 12,000 మంది గెరిల్లా సైన్యాన్ని తయారుచేసి.. అనేక చిన్నకోటలను వశపరచుకొని, గోల్కొండ కోటపై జెండా ఎగరేసిన పాపన్న గౌడ్ ది గొప్ప పోరాట స్ఫూర్తి అని పేర్కొన్నారు. తమ పాలనలో సామాజిక న్యాయాన్ని పాటించాడని వివరించారు. దేశంలో కులగణనను చేపట్టి, జనాభా దామాషా అనుగుణంగా వారికి అవకాశాలు కల్పించాలని, దేశ సంపదను పంచాలన్నదే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అభిమతమన్నారు. రాజకీయంగా నష్టం జరిగినా సామాజిక





న్యాయం విషయంలో రాహుల్ గాంధీ వెనక్కు తగ్గరని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు పెంచిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని తమ రేవంత్ రెడ్డి ప్రభుత్వం యోచిస్తుందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ప్రతిపాదిస్తున్న సామాజిక న్యాయం దిశగా తెలంగాణలోనూ తమ కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తుందని పేర్కొన్నారు. గౌడ కులస్తులకు ఏ సమస్య వచ్చినా తాను అండగా ఉండి పని చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు కూచుకుల్ల దామోదర్ రెడ్డి, గోరేటి వెంకన్న, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కెవిపిఎస్ ఆధ్వర్యంలో అధ్యయన యాత్ర ప్రారంభం

**-చెన్నూరు ఆశ్రమ పాఠశాలలో అదనపు గదులు ఏర్పాటు చేయాలి**

-ఎస్సీ హాస్టల్లో ఒక్క విద్యార్థి కూడా లేదు

శిథిలవస్థలో భవనం వర్షం పడితే రూములు ఊరిస్తున్నాయి అపరిశుభ్రంగా మరుగుదొడ్లు పనికి రాకుండా ఉన్నాయి. వార్డెన్ నిర్లక్ష్యం వల్ల ఒక్కరోజు సెలవు వచ్చిన విద్యార్థులు ఇంటికే తక్షణమే జిల్లా అధికారులు స్పందించాలి



మన సాక్షి గొంతుక, జూలై 22. (చెన్నూర్)

చెన్నూరు పట్టణంలోని ఆశ్రమ పాఠశాలలో కెవిపిఎస్ అధ్యయన యాత్ర ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దూర్కే మోహన్ మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో 178 మంది విద్యార్థులు చదువుతున్నారు విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు లేవని దృష్టికి కెవిపిఎస్ యాత్ర బృందం దృష్టికి తీసుకొచ్చారు. బెంచీలు లేక నేలపైనే చదువుకుంటున్న పరిస్థితి ఉన్నది. డైనింగ్ హాల్ లేదు రెండు నెలలు గడుస్తున్న హాస్టల్లో పెట్టెలు. ప్లేట్స్ గ్లాసులు ఇవ్వలేదు. వర్షాకాలంలో పిల్లలు వేడినీళ్ళ లేక చల్లటి నీళ్లతోనే స్నానాలు చేస్తున్నారని యాత్ర దృష్టికి తీసుకురావడం జరిగింది. తక్షణమే పై అధికారులు స్పందించి ఈ యొక్క సమస్యలు పరిష్కరించాలని చెప్పి కెవిపిఎస్ యాత్ర బృందం డిమాండ్ చేస్తుంది లేనియెడల ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని చెప్పి తెలియడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ చెన్నూర్ మండల్ నాయకులు కావేరి మధుకర్ పాల్గొన్నారు.

# మెదక్ వైద్య కళాశాలలో ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

మన సాక్షి గొంతుక న్యూస్ మెదక్ ప్రతినిధి



ఈనెల 25న ఉదయం 11 నుండి సాయంత్రం04 గంటల వరకు మెదక్ ప్రభుత్వ వైద్యశాలలో ఇంటర్వ్యూలు నిర్వహణమెదక్ ప్రభుత్వ వైద్య కళాశాలలో గౌరవ వేతన కాంట్రాక్ట్ ప్రాతిపదికన ప్రొఫెసర్లు-25, అసోసియేట్ ప్రొఫెసర్లు-28, అసిస్టెంట్ ప్రొఫెసర్లు-56 భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, కళాశాల ప్రిన్సిపల్ ఎస్ రవీంద్ర కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు పోస్ట్ కు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఎండి /ఎ%శీ%ఎస్/ డిఎన్బి, పీజీ డిగ్రీలో సాధించిన మార్కులు ట్యూటర్ పోస్టులకు ఎంబీబీఎస్ లో సాధించిన మార్కులు అర్హత పరీక్షలో 50 శాతం మార్కులు పరిగణలోకి తీసుకుంటామని ఆర్ఓఆర్ ను అనుసరిస్తారని తెలిపారు .ట్యూటర్ సీనియర్ రెసిడెంట్ పోస్టులకు దరఖాస్తుదారుడి వయసు 31 -3 -2025 నాటికి 45 ఏళ్లలోపు ఉండాలని స్థానికేతర అభ్యర్థుల కంటే స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు చెప్పారుప్రొఫెసర్ల వేతనం నెలకు 1,90,000 ఉంటుందని, అసోసియేట్ ప్రొఫెసర్ల వేతనం- నెలకు- 1,50,000 , అసిస్టెంట్ ప్రొఫెసర్ల వేతనం నెలకు-1,25000 ఉంటుందని తెలిపారు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మెదక్ జిల్లా డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రం ఆధీనంలో పనిచేయడానికి 31. 3 .2025 వరకు గౌరవ వేతనం ప్రాతిపదికన ప్రొఫెసర్లు అసోసియేట్ ప్రొఫెసర్లు అసిస్టెంట్ ప్రొఫెసర్లు పోస్టులు నియామకం చేస్తున్నట్లు చెప్పారుస్థానికేతర అభ్యర్థుల కంటే స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యం ఉంటుందన్నారుబయటి రాష్ట్ర అభ్యర్థుల తమ నియామకాన్ని ధ్రువీకరించడానికి ఎంపికైన వారం రోజుల్లోగా తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ నుండి తమ అర్హతను నమోదు చేసుకోవాలని తెలిపారుఒరిజినల్ అకాడమిక్ సర్టిఫికెట్లు పాస్పోర్ట్ సైజ్ ఫోటో రెండు సెట్లు అకాడమిక్ సర్టిఫికెట్ల ఫోటో కాపీలతోఈనెల 25వ తారీకు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 04 గంటల వరకు మెదక్ జిల్లా ప్రభుత్వాస్పత్రిలోని పర్యవేక్షక ఛాంబర్లో ఇంటర్వ్యూలు హాజరుకావాలని చెప్పారు

# కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను తెలంగాణ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి గడ్డం కాశీనాథ్

మన సాక్షి గొంతుక /న్యూస్ మెదక్ ప్రతినిధి



భారతీయ జనతా పార్టీ ఓబిసి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బీసీ డిక్లరేషన్ ఉద్యమాన్ని మెదక్ జిల్లా ఓబీసీ శాఖ ఆధ్వర్యంలో అన్ని మండల కేంద్రాల్లో తాసిల్దార్లకు వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమంలో భాగంగా మెదక్ హవేలీఘన్పూర్ రామయంపేట్ నిజాంపేట్ మండల కేంద్రంలోని ఎమ్మార్వో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది తదనంతరం మెదక్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి లో బీసీ డిక్లరేషన్ అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న దానికి నిరసనగా తెలంగాణ రాష్ట్రంలోని బీసీల అందరికీ ఇచ్చిన హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ ఓబిసి మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల లోపు కుల గణన చేసి బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీ లందరికీ రిజర్వేషన్లు పెంచుతామన్న కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బీసీ రిజర్వేషన్లను 23% నుండి 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చి ప్రభుత్వ సివిల్ కన్స్ట్రక్షన్ మెయింటెనెన్స్ కాంట్రాక్టర్లలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం గొల్ల కురుమలకు అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోపే రెండవ దశ గొర్రెల పంపిణీకి సంబంధించి రెండు లక్షల రూపాయలు లబ్ధిదారుని అకౌంట్లో వేస్తామని హామీ మరచి గొల్ల కురుమలను తప్పుదోవ పట్టించిన రేవంత్ రెడ్డి బీసీ సబ్ ప్లాన్ కు తగిన నిధులు మంజూరు చేసేందుకు మొదటి అసెంబ్లీ సెషన్ లో చట్టబద్ధమైన హోదాతో జ్యోతిరావు పూలే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి ఏడాదికి 20వేల కోట్ల రూపాయల చొప్పున ఒక లక్ష కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి... ఎనిమిది నెలలు గడుస్తున్న నిధుల విషయం పైన ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరం ఎం.. బి. సి..కులాల కోసం ప్రత్యేక సంక్షేమ మంత్రిత్వ శాఖను ఇంతవరకు ఏర్పాటు చేయలేదు..కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని బీసీ కులాల సమగ్ర అభివృద్ధికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి బీసీ యువతకు చిరు వ్యాపారులకు ఉన్నత విద్య కోసం వడ్డీ లేకుండా పూచి కత్తు లేకుండా పది లక్షల రుణాలు ఇస్తాను.. అని రేవంత్ రెడ్డి ఎక్కడ బీసీ కుటుంబాల యువతకు ర్యాంకుతో సంబంధం లేకుండా మొత్తం ఫీజు రియంబర్స్మెంట్ ద్వారా ఆరు నెలల్లో ఇస్తామని బీసీ యువతను ఉద్యోగాలకు అర్హత లేకుండా చేస్తున్న ముఖ్యమంత్రిని భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ప్రశ్నిస్తుంది ..సమయం

గడుస్తున్నప్పటికీ రాష్ట్రంలో ఉన్నటువంటి మత్స్య సంఘాలకు చేప పిల్లల పంపిణీ చేయకుండా బిడ్లు ఆహ్వానించి 100 కోట్ల స్కాంకు అవినీతికి తెరలైపిన కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్ . మున్నూరుకాపు. గంగపుత్ర గౌడ కులస్తులకు. పద్మశాలి.. విశ్వకర్మ. రజక సామాజిక వర్గాలకు ఇచ్చిన హామీలన్నీ కూడా నెరవేర్చేందుకు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం. కనీసం క్యాబినెట్లో నిర్ణయాలు తీసుకోలేని చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కళ్ళు తెరిపించడానికి భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో మెదక్ జిల్లా అన్ని తహసిల్దార్ కార్యాలయంలో తహసీదారులకు వినతి పత్రాలు అందజేసి ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లడానికి భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చ కంకణం కట్టుకుంది.. మెదక్ జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించినట్టు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో హవేలీ ఘనపూర్ మండల అధ్యక్షుడు ఈర్ల రంజిత్ రెడ్డి, మెదక్ టౌన్ ప్రెసిడెంట్ నాయిని ప్రసాద్, జిల్లా నాయకులు రాగి రాములు వెనుముల సిద్ధి రాములు రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యుడు చింతల శేఖర్ రామంపేట టౌన్ ప్రెసిడెంట్ భాను ,ఆకుల రమేష్ ఓబీసీ ఉపాధ్యక్షుడు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు తీగల శ్రీనివాస్ గౌడ్ అంజయ్య హవేలిగన్పూర్ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు మంగలి రాజు ,బూత్ అధ్యక్షుడు కల్ల వేణు తదితరులు పాల్గొన్నారులి

జిల్లాలోని పంచాయతీరాజ్ శాఖకు చెందిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్.శ్రీనివాస రావు కరీంనగర్ జిల్లా నుంచి జనగామ జిల్లాకు బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా ఆయన సోమవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

